ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 29 : ప్రైవేటీకరణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యుడు సూర్ణపు సోమయ్య అన్నారు. గురువారం పట్టణంలోని నున్న నారాయణకాలనీలో పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాజమౌలి, వెంకన్న, ఉపేంద్ర పాల్గొన్నారు.

డిజిటల్ బోర్డు, కంప్యూటర్ల అందజేత

కురవి, ఆగస్టు 29 : సీరోలు మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన కొండపల్లి జగదీశ్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి బంధువులు నూకల నరసింహారెడ్డి, కొండపల్లి సుధీర్‌రెడ్డి, కొండపల్లి విజయ పాల్‌రెడ్డి మన్నెగూడెం ఉన్నత పాఠశాలకు డిజిటల్ బోర్డు, రెండు కంప్యూటర్లను బహూకరించారు. కార్యక్రమంలో డీఈవో రాజేశ్వర్, ఏసీజీఈ మండుల శ్రీరాములు, ఎంఈవో పూల్‌చంద్, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాధర్‌రావు, హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీరోలు పోలీసుస్టేషన్ తనిఖీ

కురవి(సీరోలు), ఆగస్టు 29: సీరోలు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం తొర్రూరు డీఎస్పీ సురేశ్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులు, పోలీ సుస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్, ఎస్సై నగేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కేసముద్రం, ఆగస్టు 29: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయని కేసముద్రం విలేజ్ జడ్పీఎస్ఎస్ హెచ్ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి అన్నారు. క్రీడాదినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాలలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కస్తూరి పద్మ, చీకటి వెంకట్రామనర్సయ్య, లింగమూర్తి, నాగమణి, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జెజ్జరి వంశీయులు

జల్‌జిందరాజు ఆలయంలో కొత్తల పండగ

గంగారం, ఆగస్టు 29 : మండల కేంద్రంలో జల్‌జిందరాజు ఆలయంలో జెజ్జరి వంశీయులు కొత్తల పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయాన్ని శుద్ధి చేసి పసుపు, కుంకుమతో అలంకరించారు. ఈ వానకాలంలో చేతికొచ్చిన మక్కజొన్న పంటను దేవుడికి నైవేద్యంగా సమర్పించి, కుటుంబ సభ్యులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజార్లు జెజ్జరి లక్ష్మయ్య, సమ్మయ్య, బాలయ్య, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం కుటుంబ నిర్ధారణ పత్రాలు

నర్సింహులపేట, ఆగస్టు 29 : రుణమాఫీ కోసం రైతుల నుంచి కుటుంబ నిర్ధారణ పత్రాలు స్వీకరిస్తున్నట్లు ఏవో వినయ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని జయపురం గ్రామంలో ఎస్‌బీఐ బ్రాంచ్‌కి సంబంధించి 25 కుటుంబాలను సర్వే చేసినట్లు తెలిపారు.

నీటి సంపులో పడి చిన్నారి మృతి

గూడూరు, ఆగస్ట్ 29 : ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి చిన్నారి మృతి చెందిన ఘటన మండలంలోని పడమటితండా శివారు భగ్యతండాలో గురువారం జరిగింది. తండావాసుల కథనం ప్రకారం.. తండాకు చెందిన గుగులోత్ వెన్నెల, సుమన్ దంపతుల కుమార్తె గుగులోత్ పుష్ప(3)ను గురువారం తల్లిదండ్రులు నానమ్మ దగ్గర వదిలి పనులకు వెళ్లారు. నానమ్మ ఇంట్లో పనులు చూసుకుంటుండగా, చిన్నారి పుష్ప ఆడుకుంటూ వెళ్లి నీటిసంపులో పడింది. చిన్నారి కనబడకపోయే సరికి నానమ్మతో పాటు చుట్టుపక్కల వాళ్లు వెతికారు. సంపులో పడిపోయిన చిన్నారిని గుర్తించి బయటికి తీశారు. కానీ అప్పటికే మృతి చెందింది. అప్పటిదాకా కళ్లముందు ఆడుకుంటూ కనిపించిన చిన్నారి మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

పంటల సంరక్షణ చర్యలు ముఖ్యం

డీఏవో విజయనిర్మల

పెద్దవంగర, ఆగస్టు 29 : పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచన మేరకు రైతులు సంరక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. గురువారం మండలంలోని పోచంపల్లి, గంట్లకుంట, అవుతాపురం, ఉప్పరగూడెం, పెద్దవంగర గ్రామాల్లోని పంట క్షేత్రాలను ఆమె పరిశీలించారు. పెద్దవంగర రైతు వేదికలో రుణమాఫీ కానీ రైతులతో మాట్లాడారు. రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందొద్దని, ప్రభుత్వం ప్రత్యేకంగా సర్వే చేస్తున్నదన్నారు. రుణమాఫీ కానీ రైతుల నుంచి ఇప్పటికే 207 దరఖాస్తులు వచ్చినట్లు ఏవో స్వామి తెలిపారు. ఏఈవోలు యశస్విని, విశ్వశాంతి, రాజు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న డీఏవో విజయనిర్మల

నిత్యావసరాల ధరలను నియంత్రించాలి

కురవి, ఆగస్టు 29 : నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. మండల కేంద్రంలోని నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. నిత్యావసరాల ధరలు తగ్గించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 2న చేపట్టనున్న జిల్లా కార్యాలయాల ముట్టడిని ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, కరణం రాజన్న, కన్నె వెంకన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేశ్, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'దళారులను ఆశ్రయించొద్దు'

తొర్రూరు, ఆగస్టు 29: లేబర్ కార్డు కలిగి ఉన్న అసంఘటిత కార్మికులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని తొర్రూరు సహాయ కార్మిక అధికారి బీ రవి సూచించారు. స్థానిక కార్మిక కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులు కొత్తగా లేబర్ కార్డుల నమోదు, ఇతర పథకాల కోసం నేరుగా లేబర్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తొర్రూరు : తహసీల్దార్ వినోద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వామపక్షాల నాయకులు

మహబూబాబాద్ రూరల్ : అమనగల్ కెనరా బ్యాంక్ ఎదుట ధర్నా చేస్తున్న పట్టణవాసులు

డోర్నకల్ : తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

- వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో
- సగం మందికి మాఫీ కాలేదని ఆరోపణ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 29 : ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. గురువారం మండలంలోని అమనగల్ కెనరా బ్యాంకు ఎదుట స్థానిక రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని, రైతులకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. జోగ్యానాయక్, సురేశ్, వెంకటయ్య, వీరన్న, రంగమ్మ పాల్గొన్నారు.

రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

తొర్రూరు : ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలో గాంధీ సెంటర్‌లో వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, తహసీల్దార్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వామపక్ష పార్టీల జిల్లా నాయకులు బొల్లం అశోక్, భిక్షపతి, ముంజపల్లి వీరన్న, లింగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. రైతుబంధును పెంచి ఇస్తామని చెప్పిన మోసం చేసిందని, నిబంధనల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా సాధించే వరకు రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు ఎండి యాకూబ్, బండపల్లి వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల సాయిలు, బంధు మహేందర్, లక్ష్మణ్, సాయిమల్లు, కొత్త వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్, ఉడుగుల రాములు, బోర స్వామి, యాకయ్య, మట్టపల్లి కుమార్, ఏకాంతం, వీరన్న, పరశురాములు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

డోర్నకల్ : అర్హులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గత డిసెంబర్ 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేశారన్నారు. 40 శాతం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు ఉప్పెనపల్లి శ్రీనివాస్, దాసరి మల్లేశం, పెంటిక వెంకట్రాములు, సైదులు, శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

సంపూర్ణంగా రుణమాఫీ చేయాలి

కొత్తగూడ : కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూణెం ప్రభాకర్, ముల్కూరి జగ్గన్న అన్నారు. ఈ మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి గొప్పగా ప్రచారం చేసుకుంటున్న రుణమాఫీ అర్హులైన రైతులందరికీ కాలేదన్నారు. కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందిపెడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పైండ్ల యాకయ్య, ఈక భిక్షం, గొంది సమ్మక్క, కే పాపన్న, కురుసం రంగయ్య, కొమ్మాలు, మాజీ ఎంపీటీసీ ఎర్రక్క మల్లేశ్ పాల్గొన్నారు.

రైతు భరోసా అందజేయాలి

కురవి : రాష్ట్రంలో 42లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కురవి తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల కమిటీ నాయకులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయడంతో పాటు రైతు భరోసా వెంటనే అందజేయాలన్నారు. మండల కమిటీ సభ్యులు జంగం ఉప్పలయ్య, కట్ల కృష్ణయ్య, చెలగొల్ల మల్లయ్య, మల్సూర్, నరసింహారావు, మద్దెల సుభద్ర, అనసూర్య, బాలు, బాలాజీ పాల్గొన్నారు.

షరతులు పెట్టొద్దు..

బయ్యారం : ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు నంబూరు మధు, మండల కార్యదర్శి తిరుపతిరావు గురువారం మండలకేంద్రంలో ఏవో రాంజీనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. 2015 నుంచి 2023 వరకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణాలు మాఫీ చేసి కొత్తవి ఇవ్వాలన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీ, బ్యాంకు, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ రాజు, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఇస్సంపల్లి సైదులు, పెరుమాండ్ల బాబు గౌడ్, తోట నర్సయ్య, భిక్షపతి, మంగ్యా, పుల్లయ్య, ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక మండల కమిటీ

గార్ల, ఆగస్టు 29: జన విజ్ఞాన వేదిక మండల కమిటీని మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా కార్యదర్శి ఆర్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మచార్ల సుందర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా జీనత్‌కుమార్ (ఎస్సై), గౌరవ సలహాదారుడిగా అప్పయ్య, సహ అధ్యక్షుడిగా వీరన్న, సహాయ కార్యదర్శి దేవేందర్ రెడ్డి, చెక్‌ముకి కన్వీనర్‌గా వీరస్వామి హెల్త్ కన్వీనర్‌గా శ్రీనివాస్, కల్చరల్ కన్వీనర్‌గా డీ శ్రీను, సమతా కన్వీనర్‌గా విజయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కస్తూర్బాలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గంగారం, ఆగస్టు 29: కస్తూర్బా గాంధీ పాఠశాలలో నాన్‌టీచింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 30న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కేజీబీవీ నాన్ టీచింగ్ కార్మికులతో కలిసి కరపత్రాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కేజీబీవీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి,వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక, పుల్లమ్మ, కౌసల్య, విజయ, రజిత, సునీత, కోమల, లక్ష్మి పాల్గొన్నారు.

పెసర పంటను పరిశీలిస్తున్న ఏవో వినయ్‌కుమార్

పెసర పంట పరిశీలన

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

నర్సింహులపేట, ఆగస్టు 29 : మండలంలోని ఎర్రచక్రుతండాతో పాటు పలు గ్రామాల్లో వేసిన తెలంగాణ సీడ్స్ మధిర 385 రకం పెసర పంట పూత కాత లేక రైతులు ఇబ్బందిపడుతున్న పరిస్థితిపై గురువారం 'నమస్తే తెలంగాణ'లో 'పూత లేదు.. కాత లేదు' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఏడీఏ విజయచంద్ర ఆదేశాల మేరకు గురువారం ఏవో వినయ్‌కుమార్ పెసర పంటను పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా పూత కాత ఆలస్యమైందని కొంతమంది రైతులు ఇప్పటికే దున్నిట్లు తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొన్న వెంటనే రసీదు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఈవో విష్ణు, రైతులు ద్యాలీ, వెంకన్న ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

మరిపెడ, ఆగస్టు 29: ప్రశాంత వాతావరణం అన్ని మతాల వారు పండుగలు జరుపుకోవాలని డీస్పీ సురేశ్ సూచించారు. గురువారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పీఎస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాల కోసం నిర్వాహకులు ముందస్తుగా ఆయా పోలీస్‌స్టేషన్లలో అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్ గౌడ్, ఎస్సైలు సతీశ్, సంతోష్, జాన్సీ, నగేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ సురేశ్

వివాహిత ఆత్మహత్యాయత్నం

తొర్రూరు, ఆగస్టు 29: కుటుంబ కలహాలతో బుర్రి రమ అనే వివాహిత గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళితే.. భర్తతో గొడవ కారణంగా ఐదేళ్లుగా వేరుగా ఉంటున్న రమ కుటుంబ కలహాలతో తనతో సన్నిహితంగా ఉంటే ఓ వ్యక్తి షాపు ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నది. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేశారు. అప్పటికే 30శాతం మేర కాలిన గాయాలతో ఉన్న రమను ఎస్సై ఉపేందర్ 108లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. రమ ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

కురవి, ఆగస్టు 29 : మండలంలోని ఎంపీయూపీఎస్ సూదనపల్లి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం వెంకన్న గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, అంజద్‌పాషా, బాలరాజు, సరోజ, సారంగం, శుభ, ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సోమ ప్రవీణ, చంద్ర ప్రకాశ్, లెంకల సంతోష్ రెడ్డి, మైసయ్య, పంజాల సునీల్, మున్నీ, తీగల శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

నెల్లికుదురు : గిడుగు రామ్మూర్తి, హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్

డోర్నకల్‌లో..

డోర్నకల్, : తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జే కమల, బిచ్చు, రామూనాయక్ పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో..

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలోని కృష్ణకాలనీలో గురువారం శుభోదయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆచార్య గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతారావు, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలుగు కవి గిడుగు రామ్మూర్తి, క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : మండలంలోని గున్నెపల్లి, దాట్ల ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు బాల కవిత సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, వెంకన్న, మధు, భాస్కర్, సునీత, రామయ్య, విజయ్‌కుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి

డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కురవి: సూధనపల్లి పాఠశాలలోని ప్రొజెక్టర్ ద్వారా గిడుగు రామ్మూర్తి సేవలను విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

క్రీడలతో మానసికోల్లాసం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 29 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. గురువారం జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో జిల్లా అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్‌కుమార్, వరలక్ష్మి, నరసింహస్వామి, వీరన్న పాల్గొన్నారు.

ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి

ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మరిపెడ, ఆగస్టు 29: క్రీడా కారుడు ధ్యాన్ చంద్ జయంతిని గురువారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం హైస్కూల్‌లో నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అర్జున్, ఉపాధ్యాయులు మంగీలాల్, లింగాల మహేశ్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, సందీప్, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

క్రీడలతోనే గుర్తింపు..

పెద్దవంగర : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని ఇన్‌చార్జి హెచ్ఎం రాజలింగం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, సదయ్య, తఖీపాషా, అంజయ్య, గౌరీశంకర్, రమేశ్, సత్యం, శ్రీధర్, కరుణ, సారయ్య, సువర్ణ, హైమ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో నివాళులర్పిస్తున్న రాజేశ్

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : క్రీడారంగంలో దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ గొప్ప క్రీడాకారుడని ప్రముఖ విద్యావేత్త రాజేశ్ అన్నారు. ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్త శ్రీనివాస్, జిల్లా రామకృష్ణ, వెంకన్న, సాయికుమార్ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య

క్రీడలతో సత్ప్రవర్తన

తొర్రూరు, ఆగస్టు 29: క్రీడలతో సత్ప్రవర్తన అలవడుతుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని, ప్రపంచ తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తొర్రూరు(శాట్) ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమాలను నిర్వహించారు. శాట్ ఆధ్వర్యంలో తొర్రూరు హైస్కూల్ నుంచి విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, హెచ్ఎంలు జెల్ల లక్ష్మీనారాయణ, బీ వెంకటేశ్వర్‌రావు, జే తనూజ, ఎస్ ఉపేందర్‌రెడ్డి, శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, ఇండియన్ స్పోర్ట్స్ యజమాని భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొమ్మిది మంది బైండోవర్

నర్సింహులపేట, ఆగస్టు 28: మండలం వ్యాప్తంగా నల్లబెల్లం, గుడుంబా తయారీ, అమ్మకంతోపాటు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సురేశ్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నల్లబెల్లం, అమ్మకం, గుడుంబా అమ్మకం, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న తొమ్మిది మంది